Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

గురువారం 29-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 233 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## గ్రామంలో తీవ్ర విషాదం.. ఒకే చీరతో ఉరేసుకుని ప్రేమజంట ఆత్మహత్య




## సింగరేణిలో భారీ అగ్నిప్రమాదం




## అలాంటి వారికే టికెట్లు.. మున్సిపల్ అభ్యర్థులపై డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు




## హైదరాబాద్ కమిషనరేట్‌లో పరిధిలో 46 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీలు




## గ్రూప్-2 తుది ఎంపిక జాబితాను విడుదల చేసిన ఏపీపీఎస్సీ




## నాటు కోడి మృతి.. 11 మందిపై కేసు




## సమస్యలపై పవన్ ఫోకస్.. కేంద్రానికి కీలక విజ్ఞప్తి




## ఏపీ మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు




న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు వేదికైంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా మొత్తం 35 అజెండా అంశాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా వైద్య రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, పిడుగురాళ్ల వైద్య కళాశాలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రివర్గం విస్తృతంగా చర్చించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ చేయాలని, అలాగే పలమనేరులో లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

## కాలి బూడిదైన మరో ట్రావెల్స్ బస్సు.. స్పాట్‌లో 36 మంది?




న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): ఏసీ స్లీపర్ బస్సుల్లో ప్రయాణించాలంటేనే నిన్నటి వరకూ వెన్నులో వణుకు పుట్టేది. అందుకు కారణం గతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదాలు. ఇప్పుడు నాన్ ఏసీస్లీపర్ బస్సులో కూడా మంటలు చెలరేగి కాలి బూడిదైంది. శివమొగ్గ జిల్లాలోని హోసనగర నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ నాన్-ఏసీ స్లీపర్ బస్సు మంగళవారం రాత్రి హోసనగర తాలూకాలోని సుదూర్ సమీపంలో అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. 36 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్న బస్సు సుదూర్‌కు చేరుకుంటున్న సమయంలో డ్రైవర్ క్యాబిన్‌లో పొగలు కనిపించాయి. భయాందోళనకు గురైన డ్రైవర్ రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో బస్సును ఓ చెట్టును ఢీకొట్టి ఆపినట్లు సమాచారం.

అప్పటికి ప్రయాణికులు నిద్రపోకపోవడంతో ఘోర ప్రమాదం తప్పింది. బస్సు చెట్టును ఢీ కొట్టడంతో అలర్టైన ప్రయాణికులు.. కిటికీలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ తెరిచి బస్సు నుంచి బయటకు దూకారు.ఈ క్రమంలో డ్రైవర్, కండక్టర్ సహా ముగ్గురికి కాలిన గాయాలు కాగా, మరికొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి.

## ధాన్యం ఉత్పత్తుల్లో ప్రపంచంలో భారత్ నంబర్ వన్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): పార్లమెంట్ లో 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశాలకు హాజరయ్యారు. తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. మూడోసారి ఎన్డీయే అధికారంలో తీసుకొచ్చిన మార్పులు, దేశంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వికసిత్ భారత్ వైపు దేశం వేగంగా అడుగులు వేస్తోందని, గడిచిన పదేళ్లలో దేశం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం నిజాయితీతో కూడిన పారదర్శక పాలన అందిస్తోందని కితాబిచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మారుమూల గ్రామాలకు కూడా త్రాగునీరందించామని తెలిపారు. గత పదేళ్లలో దేశంలో 4 కోట్ల పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చామని, 10 కోట్ల మందికి ఎల్పీజీ కనెక్షన్లు కూడా ఇచ్చామని చెప్పారు. లక్షా 80 వేల ఆయుష్మాన్ భారత్ కేంద్రాల్లో రోగులకు చికిత్స చేస్తున్నామన్నారు.



**పేదరికం నుంచి 25 కోట్లమందికి విముక్తి:** గడిచిన పదేళ్లలో దేశంలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగించినట్లు రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. దేశంలో ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 150 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తులతో దేశం అగ్రస్థానంలో ఉందన్నారు.

## 'ఏదో ఒకరోజు బాంబ్ పేల్చడం ఖాయం'

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): తనకు పదవి రాకున్న పర్వాలేదని.. మునుగోడు అభివృద్ధికి నిధులు కేటాయించడంలో ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఏదో ఒక్కరోజు బాంబు పేల్చడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కోతులారం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్త విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గం అబివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. నియోజకవర్గంలో పనులు చేపట్టిన బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు సగంలో నిలిపివేసి తాము చేయలేమని చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వనదేవతల కొలువుకు వేళాయె

### మేడారంలో ఆధ్యాత్మిక కోలాహలం



- నాలుగు రోజుల మహాజాతర ఘనంగా ప్రారంభం
- సారలమ్మ రాకతో తొలి ఘట్టం పూర్తి
- పగిడిద్దరాజుపయనం-అటవీ మార్గంలో ఊరేగింపు
- నేడు సమ్మక్క తల్లి ఆగమనం జాతరకు పరాకాష్ఠ
- బెల్లం కానుకలతో మొక్కుల పర్వం
- భక్తుల సౌకర్యార్థం రూ.251 కోట్లతో భారీ ఏర్పాట్లు
- ఏఐ నిఘా, డ్రోన్లు, సీసీ కెమెరాలతో హైటెక్ జాతర

మహాజాతర 2 లో

**న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం)**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరగనుంది. రెండేళ్లకోసారి జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుక ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో కోలాహలంగా ప్రారంభమైంది. కోట్ల మంది భక్తుల కొంగుబంగారమైన వనదేవతలు గద్దెలపై కొలువుదీరే శుభఘడియలు ఆసన్నమవడంతో.. అటవీ ప్రాంతమంతా భక్తజన సంద్రమైంది. బుధవారం నుంచి ఈ నెల 31 వరకు నాలుగు రోజుల పాటు వైభవంగా సాగే ఈ జాతరకు ప్రభుత్వం సుమారు రూ.251 కోట్ల నిధులతో భారీ ఏర్పాట్లు చేసింది.

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం




న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న ఛార్టెడ్ ఫ్లైట్ ఘోర ప్రమాదానికి గురైంది. బారామతిలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా ఫ్లైట్ కూలిపోవడంతో భారీ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో అజిత్ పవార్ (66) సహా ఆరుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ప్రకటించింది.

## ప్రియుడి కోసం కన్న తల్లితండ్రులనే లేపేసిన కంత్రి నర్సు




న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): ప్రియుడి కోసం కన్నవారిని పొట్టన పెట్టుకున్న ఓ కూతురు దురాగతం బట్టబయలైంది. వికారాబాద్ జిల్లాలో దంపతుల మృతి కేసులో ఊహించని ట్విస్ట్ అందరిని షాక్‌కు గురి చేసింది. నిన్న బట్వారం మండలం యాచారం గ్రామంలో దశరథ్, లక్ష్మి దంపతరులు నిన్న ఒకరి తర్వాత మరొకలు గంటల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోయారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
గురువారం 29-01-2026

# కాలి బూడిదైన మరో ట్రావెల్స్ బస్సు.. స్పాట్‌లో 36 మంది?

మొదటి పేజీ తరువాయి

సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, అగ్నిమాపక, అత్యవసర సేవల సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనపై బి. నిఖిల్, శివమొగ్గ జిల్లా ఎస్పీ, స్పందిస్తూ.. "ఇది నాన్-ఏసీ బస్సు కావడంతో ప్రయాణికులు వెంటనే కిటికీలు తెరిచి బయటకు దిగగలిగారు. పెద్ద ప్రాణనష్టం తప్పింది. ముగ్గురికి కాలిన గాయాలు, మరికొందరికి బస్సు దూకే క్రమంలో గాయాలు అయ్యాయి" అని తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి ట్రావెల్స్ కు చెందిన బస్సు పూర్తిగా కాలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

# డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

మృతుల్లో ఇద్దరు పైలట్లు ఉన్నట్లు తెలిపింది. బారామతిలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనేందుకు వెళ్తుండగా.. ఛార్టెడ్ ఫ్లైట్ లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తున్న సమయంలో విమానం క్రాష్ అయినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం 8.45 గంటలకు విమానం కూలిపోగా వెంటనే భారీ మంటలు చెలరేగి.. అందులో ప్రయాణిస్తున్నవారంతా అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అజిత్ పవార్ మరణవార్త తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీ నుంచి బారామతికి బయల్దేరారు. అజిత్ పవార్ మృతిపట్ల మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఇతర మంత్రులు దిగ్భ్రాంతి చెందారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# సింగరేణిలో భారీ అగ్నిప్రమాదం



న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): భూపాలపల్లి జిల్లా ఫైవ్ ఇంక్లైన్ లోని సింగరేణిలో భారీ అగ్ని ప్రమాదం జరగడంతో రూ.50 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. బుధవారం ఉదయం ల్యాంప్ రూమ్ లో 1500 ల్యాంప్ లు షాట్ సర్క్యూట్ వల్ల కాలిపోయాయి. లాంప్ రూమ్‌లో ఉన్న పెట్రోల్‌ను బయటికి తరలించడంతో భారీ అగ్ని ప్రమాదం తప్పింది. అగ్నిమాపక వాహనాలు వచ్చేలోపే పూర్తిగా ల్యాంప్ రూమ్ కాలిపోయింది.

# ప్రియుడి కోసం కన్న తల్లితండ్రులనే లేపేసిన కంత్రి నర్సు

మొదటి పేజీ తరువాయి

అప్పుల బాధతో దశరథ్ గుండెపోటుకు గురై ప్రాణాలు విడువగ ఆ బాధను తట్టుకోలేక లక్ష్మి సైతం ప్రాణాలు విడిచిందని కుటుంబ సభ్యులు భావించారు. స్థానికంగా తీవ్ర విషాదం నింపిన ఈ ఘటనపై మృతుల కుమారుడు అశోక్ ఇచ్చిన ఫిర్యాదు ఇవ్వగా పోలీసుల ఎంట్రీతో ఊహించని నిజం వెలుగు చూసింది. ఇన్ స్టాగ్రామ్ ప్రియుడి కోసం సొంత కూతురే తల్లిదండ్రులను చంపి ఆపై నాటకం ఆడినట్లు వెల్లడైంది.

ఓవర్ డోస్ ఇంజెక్షన్ ఇచ్చి:

దశరథ్, లక్ష్మి దంపతుల కూతురు సురేఖ సంగారెడ్డిలో నర్సుగా పని చేస్తోంది. ఆమె ఓ యువకుడిని ప్రేమిస్తోంది. అయితే తల్లిదండ్రులు మరో వ్యక్తితో పెళ్లి చూపులు ఏర్పాటు చేయడంతో ఈ పెళ్లి చూపుల నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో తాను పని చేస్తున్న ఆసుపత్రి నుంచి తీసుకువచ్చిన మత్తు ఇంజక్షన్లు తీసుకు వచ్చింది. ఒంటి నొప్పులు తగ్గేందుకు డాక్టర్‌ను అడిగి ఇంజెక్షన్లు తీసుకువచ్చానని తొలుత తల్లికి ఆ తర్వాత తండ్రికి ఓవర్ డోస్ ఇంజెక్ట్ చేసింది. ఆ వెంటనే వారు స్పృహకోల్పోయి పడిపోగా భయాందోళనకు గురైన సురేఖ వెంటనే తన అన్న అశోక్ కు ఫోన్ చేసి అమ్మనాన్న పడిపోయారని నాటకానికి తెరలేపింది. ఇంటికి చేరుకున్న అశోక్ హుటాహుటీన తల్లిదండ్రులను ఆసుపత్రికి తరలించకా వారు అప్పటికే చనిపోయారని వైద్యులు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులకు సురేఖ తీరుపై అనుమానం కలుగగా గట్టిగా ప్రశ్నించడంతో అసలు నిజం అంగీకరించింది. తన ప్రేమ వ్యవహారానికి అడ్డుగా ఉండటం వల్లే వారిని చంపినట్లు ఒప్పుకుంది.

# ధాన్యం ఉత్పత్తుల్లో ప్రపంచంలో భారత్ నంబర్ వన్ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): పార్లమెంట్ లో 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశాలకు హాజరయ్యారు. తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. మూడోసారి ఎన్డీయే అధికారంలో తీసుకొచ్చిన మార్పులు, దేశంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వికసిత్ భారత్ వైపు దేశం వేగంగా అడుగులు వేస్తోందని, గడిచిన పదేళ్లలో దేశం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం నిజాయితీతో కూడిన పారదర్శక పాలన అందిస్తోందని కితాబిచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మారుమూల గ్రామాలకు కూడా త్రాగునీరందించామని తెలిపారు. గత పదేళ్లలో దేశంలో 4 కోట్ల పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చామని, 10 కోట్ల మందికి ఎల్పీజీ కనెక్షన్లు కూడా ఇచ్చామని చెప్పారు. లక్షా 80 వేల ఆయుష్మాన్ భారత్ కేంద్రాల్లో రోగులకు చికిత్స చేస్తున్నామన్నారు.

పేదరికం నుంచి 25 కోట్లమందికి విముక్తి

గడిచిన పదేళ్లలో దేశంలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగించినట్లు రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. దేశంలో ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 150 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తులతో దేశం అగ్రస్థానంలో ఉందన్నారు. అదేవిధంగా ఆక్వా ఉత్పత్తులు, పాల ఉత్పత్తిలోనూ భారత్ ముందంజలో ఉందని తెలిపారు. ముఖ్యంగా ఆక్వారంగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉందన్నారు. ఉత్పత్తి రంగంలో తీసుకొచ్చిన కీలక సంస్కరణలతో దేశం నుంచి ఎగుమతులు భారీగా పెరిగాయని తెలిపారు. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానానికి చేరిందన్నారు. అవినీతి రహిత పాలనను అందించడంలో ప్రభుత్వం సక్సెస్ అయిందని, ఫలితంగా ప్రజాధనంలో ప్రతీ పైసాను దేశ అభివృద్ధికి ఉపయోగిస్తున్నామన్నారు.

ఇన్కమ్ ట్యాక్స్ లో కీలక సంస్కరణలు.. సొంతంగా అంతరిక్ష కేంద్రం

ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఇన్కమ్ ట్యాక్స్ లో కీలక సంస్కరణలు తీసుకొచ్చామని రాష్ట్రపతి ముర్ము వివరించారు. రూ.12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపు కల్పించడంతో మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగిందన్నారు. భారత్ ను ఆధునిక టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుస్తున్నామని, పీఎం సూర్యఘర్ యోజనతో సాధారణ ప్రజలు సైతం విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో రైలు కనెక్టివిటీని పెంచడంతో.. ప్రజల ప్రయాణ కష్టాలు తీరుతున్నాయన్నారు. న్యూఢిల్లీ నుంచి మిజోరాం రాజధాని అయిన ఐజ్వాల్ కు నేరుగా రైలు సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో 150కి పైగా వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయన్నారు. ఇక అంతరిక్ష రంగంలోనూ వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ త్వరలోనే సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోబోతోందని ముర్ము తెలిపారు.

# గ్రామంలో తీవ్ర విషాదం.. ఒకే చీరతో ఉరేసుకుని ప్రేమజంట ఆత్మహత్య

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొమ్మనపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ అనే యువకుడు పదరా మండలం చిట్లం గుంట గ్రామానికి చెందిన సువర్ణ వారిరువురూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కొంతకాలంగా ప్రేమలో పడ్డారు. వారు ఇరువురు ఇష్టపడి వివాహం చేసుకుందామని అనుకున్నారనీ.. ఇటీవల అమ్మాయి అబ్బాయి ఇంటికి రావడంతో అమ్మాయి తల్లిదండ్రులు మందలించారని తెలిపారు. ఈ క్రమంలో ఇరువురు మనస్థాపానికి గురైనట్లు తెలుస్తుంది. అయితే మంగళవారం అమ్మాయి తమ స్వగ్రామం నుండి అబ్బాయి గ్రామానికి చేరుకున్నారని.. ఒకరిని విడిచి ఒకరు ఉండలేము అని క్షణికావేశానికి గురైనట్లు తెలుస్తుంది.

ఈ క్రమంలో తల్లిదండ్రుల అభ్యంతరాలు ఉండడం వలన మనస్థాపానికి గురైన వారు ఇంట్లోనే ఉన్నారని తెలిసింది. వారిద్దరి మధ్య ఎలాంటి సంభాషణ చోటు చేసుకుందో తెలియదు కానీ రాత్రి ఒకే చీరతో ఇద్దరూ హ్యాంగింగ్ చేసుకొని మృతి చెందారని తెలిపారు. ఆ విషయం బుధవారం ఉదయం సోదరుడు అనుమానం వచ్చి ఇంటిని తట్టగా.. ఇలాంటి ఉలుకు పలుకు లేకపోవడంతో బలవంతంగా తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా వారిద్దరూ విగత జీవులుగా కనిపించడంతో విషయం గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ నాగరాజు ఘటన స్థలానికి చేరుకొని మృతులను అచ్చంపేట ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బంధువుల నుంచి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని డీఎస్పీ తెలిపారు.

# సమస్యలపై పవన్ ఫోకస్.. కేంద్రానికి కీలక విజ్ఞప్తి

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): పిఠాపురంలోని సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టి పెట్టారు. ఈ మేరకు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్రమంత్రి మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్ శ్రీవైష్ణవని కలిశారు. పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి, రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు పలు అంశాలను కేంద్రమంత్రి దృష్టికి కెళ్లారు. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఇది 2030 జాతీయ రైల్ ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

ఆధ్యాత్మికంగా పిఠాపురం...పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్‌ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. అష్టాదశ శక్తిపీఠం, శ్రీపాద వల్లభ స్వామి కొలువైన విఖ్యాత క్షేత్రాలు పిఠాపురంలో ఉన్నందున దర్శనం నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. ఇందుకు అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. దీంతో ఆయనకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

క్రీడాకారులను ప్రోత్సహించే క్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత, అథ్లెట్ జ్యోతి యర్రాజికి విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలాన్ని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. నిరుద్యోగులకు తీపి కబురు అందిస్తూ డిగ్రీ పూర్తి చేసిన వెంటనే గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే వినూత్న ప్రతిపాదనకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది.

వీటితో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పర్యాటక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏపీ టిడ్కో ప్రాజెక్టుల కోసం హడ్కో నుండి రూ. 4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి మద్దతు తెలిపింది. రాజధాని అమరావతిలో వీధిపోటు కారణంగా ఇబ్బందులు పడ్డ రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని నిర్ణయించింది. పర్యాటక రంగ విస్తరణలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నందకోటలో ఫైవ్ స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్ మరియు థీమ్ పార్క్ ఏర్పాటుకు భూములను మంత్రివర్గం కేటాయించింది. టీటీడీలో పోస్టుల అప్‌గ్రేడేషన్, పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడనున్నాయి.

# 'ఏదో ఒకరోజు బాంబ్ పేల్చడం ఖాయం'.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లానని, వారం రోజుల్లో పూర్తిస్థాయి బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం మూడు వారాలు గడిచిన ఒక్క బిల్లు కూడా చెల్లించలేదన్నారు. రాష్ట్రంలోని కేవలం సీఎం, మంత్రుల నియోజకవర్గాలలోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసుకుంటున్నారు తప్ప ఎమ్మెల్యేల నియోజకవర్గంలో బిల్లులు ఇవ్వకపోగా నూతన పనులకు కూడా మంజూరు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రజల ప్రాణాలకు హాని కలిగించే మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు నియంత్రించేందుకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలు నివారించకపోతే తానే మహిళలతో కలిసి గ్రామాల్లో పర్యటించి బెల్టు దుకాణాలను ధ్వంసం చేస్తానని హెచ్చరించారు.

# అలాంటి వారికే టికెట్లు.. మున్సిపల్ అభ్యర్థులపై డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించినట్లే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ అందరి కంటే మెజారిటీ సీట్లు తమకే ఇవ్వబోతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. విద్యా, ఆరోగ్యంతో పాటు నగరాల్లో మౌలికాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకుపోతున్నామని రాష్ట్రంలో దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులను తాము అధికారంలోకి వచ్చాక ఇచ్చామని అన్నారు. తెలంగాణ ప్రగతి కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు వెళ్తున్నామన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అందరి ఏకాభిప్రాయంతో మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఈ బాధ్యతను సంబంధింత ఎమ్మెల్యేలు, మంత్రులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని రంగాలలో సమగ్రమైన అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్ పేరుతో ప్రణాళికను విడుదల చేశామన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటి అర తప్ప మిగతావి అన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

కాంగ్రెస్‌వే మెజారిటీ సీట్లు: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్ణయాలు జరుగుతాయన్నారు. ఆయన ఆయా పార్టీలతో చర్చించి పొత్తులపై తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. ప్రజాభవన్‌లో మంత్రు భేటీపై స్పందిస్తూ మా మంత్రులు నాతో ప్రయాణం చేయకుంటే ఆ వార్తలు రాసే వారితో ప్రయాణం చేస్తారా అని ప్రశ్నించారు. ముఖ్యంత్రి ఊర్లో లేకు కాబట్టి పాలనపరమైన అంశంలో చర్చించేందుకే కలిశామన్నారు. ఈ విషయంలో కథనాలు రాసిన వారివి పిచ్చి భ్రమలు అన్నారు. ఈ రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం, కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంగా ఉందని మా అందరి సంక్షేమం రాష్ట్ర సంక్షేమంగా ముందుకు వెళు న్నామన్నారు. మున్సిపల్ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నామన్నారు. చేరికలపై స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని నమ్మి పార్టీ జెండాను భుజాన వేసుకుని తిరుగుతున్న వారంతా కాంగ్రెస్ పార్టీ వారేనని భట్టి విక్రమార్క అన్నారు. సాధ్యమైనంత వరకు నిబంధతతో పని చేసే వారికి న్యాయం చేసేందుకు పార్టీ ప్రయత్నిస్తుందన్నారు.

# హైదరాబాద్ కమిషనరేట్‌లో పరిధిలో 46 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): హైదరాబాద్ నగరంలోని కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 46 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సీఐలకు బదిలీ, సీపీ ఆఫీసు వెయింటింగ్‌లో ఉన్న పలువురికి పోస్టింగ్‌లు ఇచ్చారు. 32 మంది సీఐలకు కొత్త పోస్టింగ్ ఇస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.ఐటీ సెల్‌లో సీఐగా పనిచేస్తున్న జి.రాజేందర్ గౌడ్‌ను వారాసిగూడ సీఐగా, స్పెషల్ బ్రాంచ్‌లో ఉన్న ఎస్.రాఘవేంద్రను మంగళ్‌హట్, గోషామహల్ ట్రాఫిక్‌లో ఉన్న జె.రాజశేఖర్‌ను టాస్క్‌ఫోర్స్ సీఐగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న ఇమ్యూనల్‌ను సుల్తాన్‌బజార్ ట్రాఫిక్, రాజును గోషామహల్ ట్రాఫిక్ సీఐగా బదిలీ చేశారు.

# గ్రూప్-2 తుది ఎంపిక జాబితాను విడుదల చేసిన ఏపీపీఎస్సీ

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అర్ధరాత్రి గ్రూప్ -2 పరీక్షల తుది ఎంపిక జాబితాను విడుదల చేసింది. మొత్తం 905 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా 891 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. ఇంకా ప్రకటించని 14 పోస్టుల్లో 7 దివ్యాంగ, 5 రిజర్వేషన్ పోస్టులకు ఆయా కేటగిరీల్లో అభ్యర్థులు లేకపోవడం, స్పోర్ట్స్ కోటకు సంబంధించి రెండు పోస్టులను రిజర్వ్ చేయాలని గతంలో హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో లా ఏఎస్‌వో , ఎక్సైజ్ ఎస్సై పోస్టులను పక్కన పెట్టింది.

2023 డిసెంబర్ 7న వైసీపీ హయాంలో గ్రూప్ -2 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. 2024 ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ, 2025 ఫిబ్రవరి 23న మెయిల్ పరీక్షలు నిర్వహించి అదే సంవత్సరం ఏప్రిల్ 4న ఫలితాలు విడుదల చేసింది.

# నాటు కోడి మృతి.. 11 మందిపై కేసు

న్యూస్ డెస్క్, 28 జనవరి (ఇది కద నిజం): నాటు కోడి చనిపోతే 11 మందిపై కేసు నమోదు అయ్యింది. ఈ ఘటన మరిపెడ మండలం మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. భూక్యా మంచా అనే వ్యక్తి ఓ నాటు కోడిని అపురూపంగా పెంచుకుంటున్నాడు. ఈ క్రమంలో.. ట్రాక్టర్ కింద పడి అది మరణించింది. దీంతో మంచా గుండె బద్ధలైంది. తన కోడిని చంపింది ఇసుక మైనింగ్ మాఫియాదేనంటూ పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు. అతని ఫిర్యాదుతో 11 మందిపై కేసు నమోదు చేశారు పోలీసులు.

ఈ సందర్భంగా బాధితుడు మంచా మాట్లాడుతూ.. మూలమర్రితండా శివారు పాలేరు వాగు నుంచి 11 మంది రెండు నెలలుగా నిత్యం అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని ఆరోపించాడు. మైనర్లతో ఇసుక ట్రాక్టర్లను మూగ జీవాలపై నుంచే నడుపుతున్నారని పేర్కొన్నాడు. ఈ క్రమంలో తన కోడిపై నుంచి ఓ ట్రాక్టర్ ఎక్కించి చంపారని తెలిపాడు.

మంచా ఫిర్యాదుతో పోలీసులకు కేసు నమోదు చేయని పరిస్థితి ఎదురైంది. ఇసుక ట్రాక్టర్ల యజమానులు వాంకుడోతు రవి, భూక్యా రఘు, వాంకుడోతు చింటు, తేజావత్ నెహ్రూ, తేజావత్ సక్రాం, తేజావత్ సీత్య, రమేశ్, భూక్యా వీరన్న, పి.హరీశ్, భూక్యా దేవా, గణేశ్‌పై మంగళవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోద చేశారు. విచారణ జరిపి నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని మంచాను పోలీసులు పంపించేశారు. అయితే వ్యవహారంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదని ఫిర్యాదుదారుడు చెబుతుండడం గమనార్హం.

# వనదేవతల కొలువుకు వేళాయె.. మేడారంలో ఆధ్యాత్మిక కోలాహలం

మొదటి పేజీ తరువాయి

మేడారం జాతరలో మొదటి ఘట్టం సారలమ్మ రాకతో మొదలైయింది. బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మను ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు గద్దెపైకి తీసుకొచ్చారు. అదే సమయంలో మహబూబాబాద్ జిల్లా పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజులు పెళ్లికొడుకుల రూపంలో కాలినడకన మేడారానికి చేరుకున్నారు. జాతరలో అత్యంత కీలక ఘట్టం నేడు జరిగే సమ్మక్క ఆగమనం. చిలుకలగుట్టపై నుంచి కుంకుమభరిణ రూపంలో ఉన్న సమ్మక్కను పూజారులు గద్దెపైకి తెచ్చే సమయంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పిస్తారు. శుక్రవారం నాడు భక్తులు దేవతలకు నిలువెత్తు 'బంగారం' (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం దేవతల 'వన ప్రవేశం'తో ఈ మహాక్రతువు ముగుస్తుంది.

భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు

ఈ ఏడాది సుమారు కోటిన్నర మంది భక్తులు మేడారానికి వస్తారని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గద్దెల ప్రాంగణాన్ని పునర్నిర్మించడంతో పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించింది. రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. వైద్యారోగ్య శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయగా.. విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా కోసం 21 శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. గిరిజన సంప్రదాయాలను గౌరవిస్తూనే.. ఆధునిక వసతులతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది.

ఈసారి మేడారం జాతరలో సాంకేతికత ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. జనసమూహాన్ని పర్యవేక్షించడంతో పాటు, జాతరలో తప్పిపోయిన చిన్న పిల్లలను, వృద్ధులను ముఖ గుర్తింపు ద్వారా త్వరగా గుర్తించేందుకు ఈ టెక్నాలజీ తోడ్పడుతోంది. వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘాతో జాతరను హైటెక్ హంగులతో నిర్వహిస్తున్నారు.

పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు పయనం

జాతరలో భాగంగా పూనుగొండ్ల గ్రామంలోని పెనుక వంశీయుల ఆధ్వర్యంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి, సుమారు 62 కిలోమీటర్ల మేర అటవీ మార్గంలో కాలినడకన మేడారానికి తీసుకువచ్చారు. ఆదివాసీల డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య సాగే ఈ ఊరేగింపు భక్తిభావంతో సాగింది. బుధవారం సాయంత్రం పగిడిద్దరాజు మేడారం చేరుకోవడంతో జాతరలో తొలి ప్రధాన ఘట్టం పూర్తయ్యింది.

గద్దె చేరుకున్న సారలమ్మ తల్లి

మేడారం సమ్మక్కసారలమ్మ జాతరలో కీలక ఘట్టంగా భావించే సారలమ్మ తల్లి రాక ఘనంగా పూర్తయ్యింది. గిరిజన సంప్రదాయాల ప్రకారం కన్నెపల్లి నుంచి మేడారం గద్దెల వద్దకు సారలమ్మ తల్లిని తీసుకువచ్చారు. పూజారులు, గిరిజన పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆచారాలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ప్రతీకను మేడారానికి తరలించారు. సారలమ్మ తల్లి రాకతో మేడారం అరణ్యం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. భక్తులు పెద్దఎత్తున బెల్లం కానుకలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు మేడారానికి సమ్మక్క తల్లి రాక

మేడారం సమ్మక్కసారలమ్మ జాతరలో అత్యంత కీలక ఘట్టమైన సమ్మక్క తల్లి రాక నేడు జరగనుంది. గిరిజన సంప్రదాయాల ప్రకారం చిలుకల గుట్ట (కన్నెపల్లి అరణ్య ప్రాంతం) నుంచి సమ్మక్క తల్లిని ఎలాంటి హడావుడి లేకుండా, నిశ్శబ్దంగా అరణ్య దేవతగా మేడారం గద్దెల వద్దకు తీసుకువస్తారు. ఇప్పటికే సారలమ్మ తల్లి కొలువుదీరిన నేపథ్యంలో, సమ్మక్క తల్లి రాకతో జాతర పరాకాష్ఠకు చేరనుంది. లక్షలాది భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ తాగునీరు, వైద్య సేవలు, రవాణా ఏర్పాట్లను మరింత పటిష్టం చేశారు.

కులమతప్రాంత భేదాలు లేకుండా లక్షలాది భక్తులు ఒక్కటై అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటుండటం ఈ జాతర విశిష్టత. అరణ్య దేవతల ఆశీస్సులతో భక్తుల కోరికలు నెరవేరాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ మేడారం జాతర ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతోంది.

### వికారాబాద్ జిల్లా దోమ మండలంలో

# బీఆర్ఎస్ పార్టీకి షాక్...

### కాంగ్రెస్ పార్టీలో చేరిన దిర్సంపల్లి గ్రామ సర్పంచ్...



ఇది కద నిజం:దోమ మండలం దిర్సంపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ విజయలక్ష్మి వెంకట్ రాములు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే TRR వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అధికార పార్టీలో ఉంటేనే గ్రామాభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని,అలాగే ఎమ్మెల్యే TRR పరిగి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విజయలక్ష్మి వెంకట్ రాములు ఈ సందర్భంగా తెలిపారు.

# చైనా మాంజాపై సైబరాబాద్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

## ప్రమాదకరంగా వేలాడుతున్న నిషేధిత మాంజా తొలగింపు









ఇది కద నిజం: రోడ్లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, నివాస ప్రాంతాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న నిషేధిత చైనీస్ మాంజా తొలగింపునకు ఈరోజు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబరాబాద్ పోలీసులు ఈరోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ చైనీస్ మాంజా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు, జంతువులకు తీవ్ర ప్రమాదం కలిగిస్తుందని విధితమే. కేపీహెచ్‌బీ, మాదాపూర్, కూకట్‌పల్లి, మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు. ఈ క్రమంలో కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌ఓ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, జీహెచ్‌ఎంసీ అధికారుల సహకారంతో కేపీహెచ్‌బీ 3వ ఫేజ్, 4వ ఫేజ్, రోడ్ నెం.1, అడ్డగుట్ట, 100 ఫీట్ రోడ్, హైదర్‌నగర్, వసంత్‌నగర్ ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, భవనాలు తదితర వాటిపై ప్రమాదకరంగా వేలాడుతున్న మాంజాను తొలగించారు. అలాగే గాలిపటాలు, మంజా విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేశారు. వీటిని వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణాలు, వ్యాపార కేంద్రాలను తనిఖీ చేశారు. చైనీస్ మాంజా వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జీడిమెట్ల పోలీస్ ఆధ్వర్యంలో చైనా మాంజా ప్రమాదాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కూకట్‌పల్లి, మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోను రోడ్లపై ఉన్న మాంజా ను తొలగించారు. చైనా మాంజా చట్ట విరుద్ధమని, దాని తయారీ, విక్రయం, నిల్వ లేదా వినియోగం నేరమని, ఇటువంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. చైనీస్ మాంజా విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. లిఎక్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

### ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్



ఇది కద నిజం: సికింద్రాబాద్ నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించిన ఘనత తమదే నని , ప్రజలు నిరంతరం తమకు బ్రహ్మరధం పడుతున్నారని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. మెట్టుగూడ డివిజన్ లో పద్మారావు గౌడ్ బుధవారం విస్తృతంగా పర్యటించి రు.86 లక్షల ఖర్చుతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. చింతాబావి, దాదర్ కాంపౌండ్, మెట్టుగూడ, మైలారగడ్డ ప్రాంతాల్లో సీ సీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పార్టీ నేతలు, శ్రేణుల సహకారంతో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని కంచు కోటగా మార్చుకున్నామని, ప్రజల సమస్యలకు వెనువెంటనే స్పందిస్తామని తెలిపారు. ప్రజలు తమ అవసరాలకు సీతాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. కార్పొరేటర్ రాసురి సునీత మాట్లాడుతూ ఏం. ఎల్. ఏ. పద్మారావు గౌడ్ సహకారంతో మెట్టుగూడ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. కార్పొరేటర్ సామాల హేమ, అధికారులు సరిత, హేమూ నాయక్, యువ నేత రామేశ్వర గౌడ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హౌసింగ్ ఏఈ

- ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు కోసం రూ. 20 వేలు లంచం డిమాండ్
- ఇప్పటికే రూ. 10 వేలు ఇచ్చినా పని కాకపోవడంతో ఏసీబీకి ఫిర్యాదు
- మిగిలిన నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు దాడి
- ఏఈని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని నగదు స్వాధీనం



ఇది కద నిజం,నార్నూర్, ఆదిలాబాద్: పేదల సొంతింటి కల నిజం చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కొందరు అధికారుల అవినీతి వల్ల అభాసుపాలవుతోంది. ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు చేసేందుకు లబ్ధిదారుడి నుండి లంచం డిమాండ్ చేసిన హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఇాజు) దుర్గం శ్రీకాంత్, బుధవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్నూర్ మండలానికి చెందిన ఓ లబ్ధిదారుడు తన ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు చేయాలని ఏఈ శ్రీకాంత్‌ను ఆశ్రయించారు. అయితే, బిల్లు పాస్ చేయాలంటే రూ. 20,000 లంచం ఇవ్వాలని ఏఈ డిమాండ్ చేశారు. బాధితుడు ఇప్పటికే రూ. 10,000 చెల్లించినప్పటికీ, మిగిలిన డబ్బులు ఇస్తేనే పని అవుతుందని ఏఈ మొండికేయడంతో బాధితుడు గత్యంతరం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో నిఘా పెట్టారు. బుధవారం ఏఈ శ్రీకాంత్ బాధితుడి నుంచి మిగిలిన నగదు తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి ఆయన్ను పట్టుకున్నారు. నిందితుడి నుంచి నగదును స్వాధీనం చేసుకుని, రసాయన పరీక్షలు నిర్వహించి లంచం తీసుకున్నట్లు నిర్ధారించారు. అనంతరం ఏఈని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# వరల్డ్‌కప్‌లోకి ఇలా రావాలనుకోలేదు..

## ట్విస్ట్ ఇచ్చిన స్కాట్లాండ్



**స్పోర్ట్స్ న్యూస్, 28 జనవరి (ఇది కద నిజం): టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంటులో చివరి క్షణంలో ఛాన్స్ దక్కించుకుంది స్కాట్లాండ్. భద్రతా కారణాల వల్ల ఐసీసీ నిర్వహిస్తున్న టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంది. అయితే బంగ్లాదేశ్ తప్పుకున్న తరుణంలో ర్యాంకింగ్స్ ను ఆధారం చేసుకుని, స్కాట్లాండ్ జట్టును తెరపైకి తీసుకువచ్చింది ఐసీసీ. అయితే ఈ నేపథ్యంలోనే క్రికెట్ స్కాట్లాండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ట్రూడీ లిండ్ బ్లేడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.**

**అసలు ఈ అడ్డదారిన ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ లోకి రావాలని అస్సలు అనుకోలేదని వివరించారు. అర్హత సాధించేందుకు ఒక ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు. ఇలాంటి ఆహ్వానాన్ని ఎవరు ఇష్టపడబోరని ఎమోషనల్ అయ్యారు. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల మధ్య ఈ టోర్నమెంట్ లోకి అడుగుపెట్టామని స్పష్టం చేశారు. ఇందులో తమ వంతు కృషి చేస్తామని వివరించారు. బంగ్లాదేశ్ జట్టుకు సానుభూతి తెలుపుతున్నట్లు కీలక వ్యాఖ్యలు కూడా చేశారు ట్రూడీ లిండ్ బ్లేడ్.**

# జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూములను కాపాడండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



ఇది కద నిజం: కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం రెవెన్యూ డివిజన్లోని జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సంబంధించి భూములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని వెంటనే అడ్డుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని నేడు కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆర్ ఐ కరీముల్లాకి సిపిఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండలంలో హైడ్రాధికారులు వచ్చి హెచ్చరించినప్పటికీ అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని అధికారులు కబ్జాలు చేస్తున్న వారి పేర్లు తెలిసినప్పటికీ వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ మళ్లీ కబ్జాలు చేసుకుంటూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని సిపిఐ గా ఇచ్చిన ప్రభుత్వ భూములను కాపాడాలని లేనిపక్షంలో వచ్చే వారం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానంద్ సిపిఐ నాయకులు ఇమామ్, వంశీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ బరిలో 'జాగృతి' సత్తా..

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో కలిసి ప్రయాణం!



ఇది కద నిజం: మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై తెలంగాణ జాగృతి ఔత్సాహిక అభ్యర్థుల పోటీ. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ప్రకటించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జావెద్ లతీఫ్, ఉపాధ్యక్షులు కె.బుచ్చిరెడ్డి. తెలంగాణ జాగృతి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతల చర్చలు.. మున్సిపల్ ఎన్నికలతో పాటు భవిష్యత్ లోనూ కలిసి పని చేయాలని నిర్ణయం.బుధవారం సాయంత్రం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యాలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో ఏఐఎఫ్ బీ రాష్ట్ర చైర్మన్ జావెద్ లతీఫ్, కన్వీనర్ జోజిరెడ్డి, ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు ఆర్ వీఆర్ ప్రసాద్, తేజ్ దీప్ రెడ్డి, కొండ దయానంద్, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ కె. నరేందర్, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బీరన్న, నల్గొండ ప్రధాన కార్యదర్శి రాము, ఐవైఎల్ స్టేట్ ప్రెసిడెంట్ ఆదిత్య, జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి సహా ముఖ్య నేతల సమావేశం




## రెండో భర్త కోసం

# సంచలన నిర్ణయం తీసుకున్న సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యక్తిగత జీవితం ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. నాగ చైతన్యతో విడాకుల తర్వాత తన కెరీర్‌పై ఫోకస్ పెట్టిన సామ్, గత ఏడాది డిసెంబర్‌లో బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరును భూత శుద్ధి పద్ధతిలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరూ తమ ప్రొఫెషనల్ లైఫ్‌లో ఎంతో బిజీగా ఉన్నారు. తాజాగా, సమంత తన భర్త రాజ్ కోసం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చర్చకు దారితీస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ డైరెక్టర్ రాజ్ నిడిమోరు క్రియేటర్ గా సమంత ప్రధాన పాత్రలో నందినీ రెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' అనే ఫ్యామిలీ, యాక్షన్, డ్రామాగా తెరకెక్కుతోంది.

ఈ సినిమా టైటిల్ కార్డులో సమంత తన పేరును "సమంత నిడిమోరు"గా మార్చుకోబోతోందని సమాచారం. గతంలో చైతన్యతో పెళ్లయ్యాక తన పేరును సమంత అక్కినేనిగా మార్చుకున్న సామ్, ఇప్పుడు రెండో భర్త ఇంటి పేరును తన పేరు పక్కన చేర్చుకోవాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఫ్యామిలీ, యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రం ద్వారా సమంత మళ్ళీ ఫామ్‌లోకి వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే ఈ పేరు మార్పు ఆమె కెరీర్‌కు ఎంతవరకు కలిసొస్తుంది? ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో సామ్ మళ్ళీ నెంబర్ వన్ హీరోయిన్‌గా నిలబడుతుందా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాజ్ పేరు సామ్ కెరీర్‌కు ప్లస్ అవుతుందా? లేక ఇండస్ట్రీకే దూరం అయ్యేలా చేస్తుందా? అని నెటిజన్లు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు అయితే కెరీర్ మళ్లీ ఫామ్‌లోకి రాబోతున్న సమయంలో ఇలాంటి నిర్ణయం అవసరమా?అని అంటున్నారు.

## ప్రభాస్ సరసన నేచురల్ బ్యూటీ

# 'కల్కి 2' లో ఊహించని మార్పులు?



ప్రభాస్ హీరోగా వచ్చిన 'కల్కి 2898 AD' బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. దీంతో ఇప్పుడు అందరి దృష్టి దీనికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' పైనే ఉంది. అయితే, ఈ సీక్వెల్ గురించి నెట్టింట ఒక షాకింగ్ వార్త వైరల్ అవుతోంది. మొదటి భాగంలో 'సుమతి'గా కీలక పాత్ర పోషించిన దీపికా పదుకొణె క్యారెక్టర్‌కు సెకండ్ పార్ట్‌లో ముగింపు పలికి, ఆ పాత్రలో ఒక కొత్త ట్విస్ట్ ఇవ్వబోతున్నారట. ఈ క్రమంలోనే నేచురల్ బ్యూటీ సాయి పల్లవి ని ఈ భారీ ప్రాజెక్ట్‌లోకి తీసుకునేందుకు దర్శకుడు నాగ్ అశ్విన్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సాయి పల్లవి తన సహజ సిద్ధమైన నటనతో ఎలాంటి ఎమోషనల్ సీన్‌నైనా పండించగలదు. ఆమెకున్న క్రేజ్, పెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు.

దీపికా పాత్ర ముగిసిన తర్వాత వచ్చే మలుపులో సాయి పల్లవి ఎంట్రీ ఉంటుందని, అది సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే ప్రభాస్-నాగ్ అశ్విన్ కాంబినేషన్ మీద గట్టి నమ్మకంతో ఉన్న ఫ్యాన్స్‌కు, ఇప్పుడు సాయి పల్లవి పేరు వినిపించడంతో అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ప్రభాస్, సాయి పల్లవి కాంబోలో రాబోతున్న మొదటి మూవీ కావడంతో వీరి కెమిస్ట్రీ చూసేందుకు అంతా ఆసక్తి చూపిస్తున్నారు. ఒకవేళ ఈ వార్త నిజమైతే, ప్రభాస్ పక్కన సాయి పల్లవిని చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది. సాయి పల్లవి డాన్స్ , నటన ఈ సినిమా రేంజ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లడం ఖాయం అని అంతా భావిస్తున్నారు.

## రామ్ ఇంకా బతికే ఉన్నాడా?

# 'సీతారామం 2' అప్డేట్!



టాలీవుడ్‌లో ఈ మధ్య కాలంలో వచ్చిన క్లాసిక్ లవ్ స్టోరీస్‌లో 'సీతారామం' టాప్‌లో ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. దుల్కర్ సల్మాన్ తన నటనతో 'రామ్'గా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేస్తే, మృణాల్ ఠాకూర్ 'సీత'గా ఒక దేవతలా మెరిసిపోయింది. వీరిద్దరి మధ్య సాగే ఆ క్యూట్ లవ్ స్టోరీకి హను రాఘవపూడి మేకింగ్, విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ తోడవ్వడంతో ఆ సినిమా ఒక ఎమోషనల్ జర్నీలా సాగింది. అయితే, ఇప్పుడు ఈ కాంబో గురించి వస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. బ్లాక్ బస్టర్ హిట్ 'సీతారామం'కు సీక్వెల్ రాబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ మళ్ళీ జతకట్టబోతున్నారు. అయితే ఇది మొదటి భాగానికి కొనసాగింపుగా ఉంటుందా లేక అదే బ్యాక్‌డ్రాప్‌లో సాగే సరికొత్త ప్రేమకథా? అనే దానిపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

మొదటి పార్ట్‌లో రామ్ మరణంతో కథ ముగియడంతో, పార్ట్ 2లో కథను ఎలా మలుపు తిప్పుతారో అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. సీక్వెల్‌లో రామ్ ఇంకా బతికే ఉంటాడా? లేక చనిపోయినట్లుగా చూపిస్తారనేది? ప్రేక్షకులకు నిద్రపట్టకుండా చేస్తోంది. బహుశా ఫ్లాష్‌బ్యాక్ సీన్స్ లేదా రామ్-సీతల మధ్య ఉన్న మరిన్ని మధుర జ్ఞాపకాలతో ఈ సినిమాను ముందుకు తీసుకెళ్లే ఛాన్స్ ఉందని టాక్. దర్శకుడు హను రాఘవపూడి ప్రస్తుతం ప్రభాస్‌తో ఒక భారీ ప్రాజెక్ట్ (ఫౌజీ) చేస్తున్న విషయం తెలిసిందే. అది పూర్తయిన వెంటనే 'సీతారామం 2' పై ఫోకస్ పెట్టే అవకాశం ఉందట. ఈ వార్త తెలియగానే ఫ్యాన్స్ ఆనందంతో ఎగిరి గంతేస్తున్నారు. 'మరోసారి థియేటర్లలో ప్రేమ వర్షం కురవబోతోంది' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. వైజయంతీ మూవీస్ వంటి భారీ నిర్మాణ సంస్థ ఈ సీక్వెల్‌ను ప్లాన్ చేస్తే మాత్రం, బాక్సాఫీస్ దగ్గర రికార్డులు తిరగరాయడం ఖాయం. రామ్ రాసిన లేఖకు, సీత ఇచ్చిన సమాధానం ఏమిటో మళ్ళీ వెండితెరపై చూడాలని ప్రతి ఒక్కరూ ఆశగా ఎదురుచూస్తున్నారు!

## మూడు పార్టులుగా

# యానిమల్

సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమా ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. యానిమల్ మొదటి భాగం గ్రాండ్ సక్సెస్ కావడంతో యానిమల్ పార్క్ పేరుతో రెండో పార్ట్ రాబోతోంది. అయితే ఈ సినిమా సీక్వెల్ పై ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. ఈ నేపథ్యంలోనే యానిమల్ పార్క్ పై హీరో రణబీర్ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ సినిమా కారణంగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చాలా బిజీగా ఉన్నారని వెల్లడించారు.

అ సినిమా పూర్తికాగానే యానిమల్ పార్క్ పట్టాలెక్కనుందని హీరో రణబీర్ కపూర్ వెల్లడించారు. 2027లో షూటింగ్ ప్రారంభిస్తామని కూడా క్లారిటీ ఇచ్చారు. యానిమల్ సీక్వెల్ లో డ్యూయల్ రోల్ ఉంటుందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమాలో హీరోగా, విలన్ గా తానే ఉండబోతున్నట్లు కూడా హింట్ ఇచ్చారు. యానిమల్ సినిమాను రెండు కాదు, మూడు పార్టులు చేసేందుకు సందీప్ ప్రయత్నం చేసినట్లు గుర్తు చేశారు రణబీర్ కపూర్.




# రామ్ చరణ్ 'పెద్ది'

## దసరాకు పోస్ట్ పోన్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమాకు సంబంధించి.. ఇప్పటికే డైరెక్టర్ బుచ్చిబాబు ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు వార్తలు వస్తుండగా.. షూటింగ్ మాత్రం అనుకున్న సమయానికి పూర్తయ్యే ఛాన్స్ లేదని తెలుస్తోంది. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం పెద్ది షూటింగ్ ఇంకా నెల రోజుల వర్క్ బ్యాలెన్స్ ఉందట. దాంతో ముందుగా మార్చి 27న సినిమాను రిలీజ్ చేయాలనుకున్నప్పటికీ.. షూటింగ్ డిలే కారణంగా ఆ డేట్ కు రావట్లేదు. రెండు నుంచి మూడు నెలలు వెనక్కి వెళ్లి మే లేదా జూన్ నెలలో రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపించింది.

కానీ ఇప్పుడు లేటెస్ట్ గా వినిపిస్తిన్న సమాచారం ప్రకారం పెద్ది సినిమాను ఏకంగా దసరాకు పోస్ట్ పోన్ చేసినట్టు సమాచారం. యూనిట్ సభ్యుల నుండి వినిపిస్తున్న దాని ప్రకారం ఇంకా షూట్ చాలా పెండింగ్ ఉంది ప్రస్తుతానికైతే ఫస్టాఫ్ మాత్రమే లాక్ చేసి రెహమాన్ కు ఆర్ ఆర్ చేసేందుకు ఇచ్చారు. అలాగే సెకండాఫ్ లో ఓ స్పెషల్ సాంగ్ కూడా షూట్ చేయాల్సి ఉంది అని తెలిపారు. నెక్స్ట్ షెడ్యూల్‌ని యూరప్‌లో ప్లాన్ చేస్తున్నారు. అక్కడ చరణ్‌పై ఓ సాంగ్‌తో పాటు యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేయనున్నారు. మరోవైపు ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ ఏఆర్.రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన చికిరి చికిరి సాంగ్‌కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో.. సంక్రాంతికి సెకండ్ సింగిల్ రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సినిమా పోస్ట్ ఫోన్ అవడంతో సాంగ్ రిలీజ్ కూడా వాయిదా వేశారు.